ఇది రణరంగమా లేక అగ్నిగుండమా... ఇది నడిపే ప్రేమా అర్థమవదే... ॥ 2 ॥

అగ్ని కణము, నీటి గుణము, రెంటిని కలిపితె నువ్వేనా...

ఇవతలివైపు దేవతవైతే... అవతలివైపు దయ్యంవా...

సమయం తింటావ్, మెదడును తింటావ్, నన్నే తింటావ్ తప్పు కాదా....

పనిపాటా లేని పిల్ల ఇంట్లో నీకు తిండిలేదా...

చూపుల తగలక, మాటలు పెగలక, ఉరుములు మెరుపులు ఆరంబం....

పాదం కేశం, నాభి కమలం రగులుకొనగా ఆనందం...

దగదగమని వెలిగేను జ్వాల, సెగ సెగమని ఎగిరెను బాలా...

తహతహమని తపనల గోల, కసి కసియని కౌగిలి ఏల...

మిత్రుల బృందం ఎదురే వస్తే పక్కకు తొలిగి నడిచితిని...

ప్రొద్దుట నిన్ను చూస్తానంటూ, రాత్రినంతా గడిపితిని...

ఇట్టా ఎట్టా రోజులు గడవదె, ఇంకా నన్నేం చేస్తావు....

మాయా మంత్రం తెలిసిన దానా త్వరగా నన్ను చంపెదవా...

ఎతాడైనా నీ తలపుల్ని బిగిసేలాగా కడుతుందా....

నన్నే కాల్చగ ఎమకల గూడు నీపేరేగా చెబుతుంది...

చిటపటమని చిందేస్తావా... వొదులొదులని విదిలిస్తావ....

దడదడమని దడిపిస్తావా... ఒంటరిగా వదిలేస్తావా.....

ఇది రణరంగమా లేక అగ్నిగుండమా... ఇది నడిపే ప్రేమా అర్థమవదే...

www.telugulyrics.org